తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం, 22.04.2024 పేజీలు : 08
Follow :

# ఆక్రమణలకు తెగబడ్డ భూబకాసురులు

**నకిలీ ధృవపత్రాలు సృష్టించి, విక్రయించిన భూమినే తిరిగి అమ్మి..**

**నలుగురు వ్యక్తులపై కేసు నమోదు**

**ఇద్దరు అరెస్టు.. పరారిలో మరో ఇద్దరు**




**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం గ్రామానికి చెందిన తెల్ల రాజయ్య (54), తండ్రి బక్కయ్య, పవర్ లూమ్ నందు కార్మికుడిగా పనిచేస్తున్నాడు. కరీంనగర్ తీగలగుట్టపల్లి లోని సర్వేనెంబర్ 233/ఇ నందు గల ప్లాట్ ను 2003 సంవత్సరంలో మూల గౌరా రెడ్డి వద్ద కొనుగోలు చేసి రిజిస్ట్రే షన్ చేసుకొని వున్నాడు. ఇదిలా ఉండగా మూల గౌరా రెడ్డి మరణానంతరం అతని కొడుకైన ఏ1.మూల తిరుమలరెడ్డిగతంలో తమకు విక్రయించిన తమ ప్లాట్లకు గల 50 ఫీట్ల రోడ్డు వారికి చెందిందేనని, దానిని ఆక్రమించి రెండు ప్లాట్లుగా విభజించి తిరు మల రెడ్డి తల్లి అయిన ఎ 4) మూల వీరమ్మ (మూల గౌరా రెడ్డి భార్య) పేరిట తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి దానిని ఎ 3) మూల సూర్య ప్రకాష్ రెడ్డి, తండ్రి మూల తిరుమల రెడ్డి ఎ2)లంక శేఖర్ లకు విక్రయిం చినట్లుగా తప్పుడు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు సృష్టించడమే గాక వాటి ఆధారంగా గోడను సైతం సృష్టించారని విచారణ జరిపి న్యాయం చేయాలనీ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన కరీంనగర్ రూరల్ పోలీసులు, బాధితుడు ఫిర్యాదులో తెలిపిన విషయాలు నిజమేనని తేలినందున నలుగురిపై కేసు నమోదు చేసి, అందులో ఎ1, ఎ2 గా ఉన్న మూల తిరుమలరెడ్డి (53), తండ్రి మూల గౌరా రెడ్డి, లంక శేఖర్ (52) తండ్రి పోచయ్య లను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరచగా కేసును పరిశీలించిన మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించగా ని కరీంనగర్ ఏ. ప్రదీప్ కుమార్ నిందితులిద్దరినీ కరీంనగర్ జైలుకు తరలించారు.



# కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తాం

**కార్మికుల కోసం పోరాడే యూనియన్ ఐఎన్‌టీయూసీనే**

**విజయవంతమైన ఐఎన్‌టీయూసీ మహాసభ**

**గోదావరిఖని, ఏప్రిల్ 21, (జనంసాక్షి) :** ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దపల్లి పార్లమెంట్ సన్నాహక సభ సింగరేణి వ్యాప్తంగా వచ్చిన కార్మికులతో కిక్కిరిసి పోయింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డి, ఐ.టి., పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్‌ఠాకూర్, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావ్, నగర మేయర్ బంగి అనిల్‌కుమార్ మాట్లాడారు.కోల్‌బెల్ట్ వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల్లో కార్మిక లోకం టీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీతో గెలిపించారని, అదే విధంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలిపించాలని, అదే విధంగా స్థానికంగా ఉన్న పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ కాకా ఆశయాలతో వస్తున్నారని వారిని ఆదరించాలని కోరారు.అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్మిక వ్యతిరేకత చట్టాలను రద్దు చేయాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని మిగతా 2లో..

# అబద్ధాల బీజేపీ..

**కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా !**

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (జనంసాక్షి)** కామారెడ్డి నియోజకవర్గం రామారెడ్డి మండలం రెడ్డిపేట గ్రామంలో జహీరాబాద్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ పాల్గొన్నారు. రెడ్డిపేట్ గ్రామానికి చెందిన సుమారు 150 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి షబ్బీర్ అలీ, సురేష్ శెట్కార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ

మిగతా 2లో..





# కంప్లైంట్ సెల్ తాత్కాలిక రద్దు

**ఎన్నికలయ్యే వరకు ఎటువంటి ఫిర్యాదులు స్వీకరించబడవు**

**కరీంనగర్ కమిషనరేట్ ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి**

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :** లోకసభ ఎన్నికల కోడ్ ప్రకటించబడి మే నెల 13వ తేదీన ఎన్నికలు ఉన్నందున ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల విధుల్లో పోలీసులు నిమగ్నమై ఉంటారని కరీంనగర్ కమిషనరేట్ కంప్లైంట్ సెల్ నందు ఎటువంటి ఫిర్యాదులు స్వీకరించబడవని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలు ముగిసిన అనంతరం అనగా మే 14 వ

మిగతా 2లో..

# కరీంనగర్ కళాకారులు చిత్రరంగంలో రాణించాలి

**'పైలం పిలగా' మూవీయూనిట్‌కు 'బండి' అభినందనలు**

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):**హనుమాన్ జయంతి సందర్భంగా పైలం పిలగా సినిమా యూనిట్ చిత్రంలోని హనుమాన్ అనంతం జై చిరంజీవ పాటను ఆదివారం కరీంనగర్ లో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా విడుదల చేయించారు. ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ... ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని యువత, సినీ కళాకారులందరూ తెలుగు సినిమా రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. తెలంగాణ యాస భాష సంస్కృతి తెలుగు సినిమా కి ట్రెండ్ గా మారిందని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ సినిమా రంగం లో తమ సత్తా చాటాలన్నారు. 'పైలం పిలగా సినిమా వంద శాతం పూర్తిగా కరీంనగర్ లోనే షూటింగ్ జరుపుకోవడం ఈ సినిమా నిర్మాత, దర్శకుడు, హీరో కరీంనగర్ వాసులే కావడం సంతోషకర విషయమన్నారు. హ్యాపీ హార్స్ ఫిలిమ్స్ నిర్మాణంలో రామకృష్ణ బొద్దుల, ఎస్.కె . శ్రీనివాస్ నిర్మాతలు గా ,ఆనంద్ గుర్రం దర్శకత్వం వహించిన పైలం పిలగా చిత్రం పెద్ద సక్సెస్ కావాలని ఆకాంక్షించారు. మూవీ యూనిట్ కు, మిగతా 2లో..





# గంజాయిపై ఉక్కుపాదం

- **అక్రమంగా తరలిస్తున్న వ్యక్తుల అరెస్ట్**
- **5కిలోల గంజాయి స్వాధీనం**
- **వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహజన్**

**వేములవాడ ఏప్రిల్ 21 (జనంసాక్షి)** అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తుల వద్ద 5 కేజీల గంజాయి స్వాదినం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వికాస్ అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు మైనర్ల ద్వారా ఒడిశా రాష్ట్రం నుండి 5 కిలోల గంజాయిని తెప్పించి జగదల్పూర్ లో కలుసుకొని ఆ గంజాయితో సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో గంజాయికి అలవాటు పడిన వ్యక్తులకు ఎక్కువ ధరకు అమ్మి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో జగధల్పూర్ నుండి ట్రావెల్స్ బస్సు ద్వారా కరీంనగర్ కి అక్కడ నుండి బస్సు లో వేములవాడకు వచ్చి పట్టణ శివారులోని చింతలటానా కి వస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు శనివారం రోజున సాయంత్రం 5 గంటలకి చింతల్టానా శివారు అర్ టి సి బస్ డిపో దగ్గర లో ఆ ముగ్గురిని వేములవాడ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకొని వారిని విచారించగా వికాస్ అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు మైనర్ వ్యక్తుల ద్వారా గంజాయిని జగదల్పూర్‌కి తెప్పించి అక్కడి నుండి

మిగతా 2లో..



## 'ఆది' ఇంట కల్యాణవైభోగం

### ఘనంగా శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం



**వేములవాడ(జనంసాక్షి):**వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వగృ హంలో ఆదివారం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.మంగళ వాయిద్యాలు భాజ భజంత్రీల నడుమ వేద పండితులు స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవానికి శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి విచ్చేసి స్వామీ వారి కళ్యాణ అనంతరం మహోత్సవం లో పాల్గొన్న భక్తులకు స్వామి చేతులమీదుగా తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగాశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ లోక కళ్యాణార్థం అది శ్రీనివాస్ కుటుంబ సభ్యులు స్వామివారి కల్యాణాన్ని నిర్వహించడం చాలా సంతోషకరమని, ఆ భగవంతుడి ఆశీస్సులతో వేములవాడ నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని దీవించారు.ఆ స్వామి వారి పేరు పైన అనేక సేవ కార్యక్రమాలు,పాఠశాలలు కట్టించి విద్యా బోధన చేస్తున్నామన్నారు.సుమారు వెయ్యేళ్ల క్రితమే సమసమాజ స్థాపనకు శ్రీరామానుజాచార్యులు కృషి చేసి గొప్ప సాధువుగా పేరుగాంచారని అన్నారు. శ్రీరామానుజాచార్యులు సమానత్వాన్ని ప్రబోధించిన సంఘ సంస్కర్త, తత్వవేత్త శ్రీరామానుజాచార్యులు అన్నారు.సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో చదువుకున్న పిల్లలు అనేక ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఒలంపిక్స్ లో కూడా పాల్గొని భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించి అనేక మెడల్స్ తీసుకువచ్చారని అన్నారు.స్వామివారి కృపతో ఉచిత వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు.. వేములవాడ ప్రాంతంలో ఒక గొప్ప నాయకునిగా ఆది శ్రీనివాస్ ఉన్నారని ,ఆయన ఆధ్వర్యంలో ఈ ప్రాంతం దినదిన అభివృద్ధి చెందుతూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటునన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెలిచాల రాజేందర్ రావుతో పాటు పెద్ద ఎత్తున భక్తులు, నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ఆదరించి అక్కున చేర్చుకోవాలి

**- టీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి 'కొప్పుల'**

గోదావరిఖని, ఏప్రిల్ 21, (జనంసాక్షి) : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం నియోజకవర్గం గోదావరిఖని పట్టణంలో 42 డివిజన్‌లోని రాజన్నల సంఘం సభ్యులను (మేకల మండి) కలిసి, అనంతరం 36 డివిజన్ చంద్రశేఖర్ నగర్ (ఒరియా కాలనీ) వాసులను, విశ్రాంతి ఉద్యోగాలు, తిలక్‌నగర్‌లో 80 మంది ఆటో యూనియన్ సభ్యులను కలిసి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసిన పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కోరారు.



# కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేయాలి

### ఎంపీ ఎన్నికల్లో గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించాలి: రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్



**రామగుండం, ఏప్రిల్ 21, (జనంసాక్షి) :** అంతర్గాం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమాన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షులు బెంబడి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి రాజు సమక్షంలో పొట్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎదలాపురం నీరజ-వెంకటేష్ 100 మంది అనుచంలతో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, నమ్మిన ప్రజలు, ప్రతి పౌరుడు భారత రాజ్యాంగ ప్రకారం తన ఓటుని వినియోగించుకొని, హక్కును సాధించుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నార న్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు ప్రజల మీద విశ్వాసంతో నమ్మకమైన పార్టీ అని కొన్ని పథకాలు అమలు చేయడం జరిగింది, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, మాట తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరూపించారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా ప్రెసిడెంట్ పెండ్యాల మహేష్, కోఆర్డినేటర్ గాదె సుధాకర్, అధికార ప్రతినిధి మడ్డి తిరుపతిగౌడ్,బరపటి శ్రీనివాస్,సింగం కిరణ్‌గౌడ్, బోధకుంట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన బాటలో ఆటో డ్రైవర్లు



**మంథని, (జనంసాక్షి) :** ఆటో సమస్యల సాధనకై ఈ నెల 24న ఎమ్మార్వో కు వినతి పత్రం, 26న కలెక్టర్ కు వినతి పత్రం, 28న శాసనసభ్యులకు వినతి పత్రం కార్యక్రమాలను విజయవంతం చేయాలని, కమాన్ పూర్ మండలం,రామగిరి మండలం, మంథని మండలంలోని ఆటో డ్రైవర్లను, యూనియన్ నాయకులను కలిసి మాట్లాడడం జరిగినది. అలాగే ఆటో బతుకులు 100 ఎపిసోడ్ల సీరియల్ ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఆటో యూనియన్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, అధికార ప్రతినిధి దార మధు ,ఆటో బతుకులు సీరియల్ టీం సభ్యులు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 30వ తేదీ నుండి జరుగు 17 పార్లమెంట్ స్థాయి సదస్సులను విజయవంతం చేయాలని, మే 9న మహాబూబాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మట్ట నరసయ్య, యాసిన్, రమేష్, పాలపుల్ల ప్రసాద్, దాసరి నవీన్, కట్ల సతీష్, తుంగల రాజు, తోటపల్లి సంతోష్, తుంగల శ్రీనివాస్, బుడిది విష్ణు, సలీం, ఖదీర్, బుక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.



## అభ్యాసక పరిచయ కార్యక్రమం

**వేములవాడ గ్రామీణం, ఏప్రిల్ 21 (జనంసాక్షి)**

అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం లో దూరవిద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సమన్వయకర్త డా.తిరుకోవెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం అభ్యాసక పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ కోర్సులకు సంబంధించి ఆఫ్లైన్, ఆన్లైన్‌లవిధానాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సార్వత్రిక విద్యాలయ అకాడమి తెలుగు కౌన్సిలర్ జింక శంకర్, కళాశాల జూనియర్ అసిస్టెంట్ ఎ.పద్మ పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సైదాపూర్(జనంసాక్షి):**మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992-93వ పదో తరగతికి చెందిన పూర్వపు విద్యార్థులు సమ్మేళనం ఒకే వేదికపై ఆదివారం కలిశారు.చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలోకలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారుగురువులు కాయిత చిన్న రాజిరెడ్డి, కొత్త మల్లారెడ్డి,కవ్వ తిరుపతి రెడ్డి దామోదర్,శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయానికి వినయ్ రెడ్డి భూమి పూజ

ఆర్మూర్, ఏప్రిల్ 21 ( జనం సాక్షి):పట్టణంలోని కుక్కల గుట్టలో పెర్కిట్ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి మందిర పున ప్రారంభ నిర్మాణంలో భాగంగా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వినయ్ రెడ్డిభూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్,పెర్కిట్ సొసైటీ డైరెక్టర్లు మానేటీ లింబాద్రి, మూడ అశోక్,ఆర్మూర్ పట్టణ కౌన్సిలర్ లు కొంతం మురళి,రింగుల భూషణ్,మామిడిపల్లి మాజి సర్పంచ్ మారుతి రెడ్డి,విడిసి అధ్యక్షులు సాహెబ్ గారి దేవేందర్,కోశాధికారి రాజు బాబు,దెగ్లుర్ గంగాధర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి,బుజ్జి రెడ్డి,చిట్టి రెడ్డి, మల్కన్న,దాసరి అనిల్, నటరాజ్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తాం

అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సింగరేణికి కొత్త బొగ్గు గనుల ఏర్పాటు కోసం కృషి చేస్తామన్నారు.అనేక రోజులుగా పెండింగ్‌లో ఉన్న 35-40 వయోపరిమితి సమస్య పరిష్కరించామని,రామగుండంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కోసం కృషి చేశామని, అదే విధంగా కార్మికులు చెల్లించే పెర్క్ మీద ఐటీ యాజమాన్యమే భరించేల కృషి చేస్తామని, కాంట్రాక్ట్ కార్మికుల హైపవర్ వేతనాల అమలు, రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంపుదల కోసం కృషి వంటి అనేక కార్యక్రమాలు చేస్తామన్నారు.కార్మికుల కోసం నిరంతరం పోరాడే యూనియన్ కేవలం ఐఎన్‌టీయూసీ అని ఘంటాపథంగా చెప్పారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ నాయకులు, బ్రాంచ్ నాయకులు, అన్ని ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు , కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కంప్లైంట్ సెల్ తాత్కాలిక రద్దు

తేదీ నుండి కమిషనరేట్ కంప్లైంట్ సెల్ నందు ఫిర్యాదుల స్వీకరణ యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ఇట్టి విషయాన్నీ ప్రజలు గమనించి, సహకరించగలరని విజ్ఞప్తి చేసారు.

## కరీంనగర్ కళాకారులు చిత్రరంగంలో రాణించాలి

చిత్రంలో పనిచేసిన నటీనటులందరికీ బండి సంజయ్ ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. చిత్ర యూనిట్ సభ్యులు మాట్లాడుతూ... పైలం పిల్లగా మూవీ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందన్నారు. హాస్య భరిత వ్యంగ చిత్రంగా పైలం పిలగా అతి త్వరలో రిలీజ్ కానుందన్నారు. మూవీలో వెబ్ సిరీస్ ఫేమ్ సాయి తేజ హీరో గా, పరేషాన్ ఫేమ్ పావని కారణం హీరోయిన్ గా నటించారని, ఇంకా ఈ చిత్రంలో డబ్బింగ్ జానకి, చిత్రం శ్రీను, మిర్చి కిరణ్ తదితరులు నటించారన్నారు. యశ్వంత్ నాగ్ మ్యూజిక్ అందించిన ఈ చిత్రం లో ఆరు పాటలను రామ్ మిర్యాల, చిత్ర, శ్రావణ భార్గవి ఆలపించారని, కెమెరా సందీప్ బద్దుల, ఎడిటింగ్ రవితేజ కూర్మన, స్టైలిష్ హారిక పొట్ట, లిరిక్స్ ఆనంద్ గుర్రం, అక్కల చంద్రమౌళి, ఎగ్జుక్యూటివ్ ప్రొడ్యూసర్ సంతోష్ ఒడ్నలా , సహ నిర్మాతలు గా కృష్ణమసునూరి, రవి వాషింగ్టన్, విజయ్ గోపు వ్యవహరించారని తెలిపారు.

## కంప్లైంట్ సెల్ తాత్కాలిక రద్దు

తేదీ నుండి కమిషనరేట్ కంప్లైంట్ సెల్ నందు ఫిర్యాదుల స్వీకరణ యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ఇట్టి విషయాన్నీ ప్రజలు గమనించి, సహకరించగలరని విజ్ఞప్తి చేసారు.

## గంజాయిపై ఉక్కుపాదం

ముగ్గురూ కలిసి వేములవాడ వచ్చి ఇక్కడ వివిధ ప్రాంతాల్లో గంజాయికి అలవాటు పడిన వ్యక్తులకు ఎక్కువ ధరకు అమ్ముతామని చెప్పాగా వారి వద్ద నుండి 5 కిలోల గంజాయి ని స్వాధీనం చేసుకొని అరెస్టుచేసి ఆదివారం రిమాండ్ కి తరలించామని అని ఎస్పీ తెలిపారు.గంజాయి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరచిన సీఐ శ్రీనివాస్,ఎస్ ఐ అంజయ్య, ఐడి పార్టీ కానిస్టేబుల్స్ సమీ, గోపాల్, శ్రీనివాస్, లను ఎస్పీ అభినందించి రివార్డ్ లు అందించారు.జిల్లాలో గంజాయి , మత్తుపదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ఈ సంవత్సరం జిల్లాలో అక్రమ గంజాయి కి సంబంధించిన 14 కేసులు నమోదు చేసి 39 మందిని అరెస్ట్ చేసి సుమారుగా ఐదు కిలోల గంజాయి స్వాధీనం చేయడం జరిగిందని, తరచుగా జిల్లాలో అక్రమ గంజాయి రవాణాకు పాల్పడితే వారిపై పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం అందివ్వండి.దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తుని నెట్టేసుకుంటున్నారని,అట్టి యువత భవిష్యత్ కాపాడే బాధ్యత మన అందరిపై ఉన్నదని,జిల్లా పరిధిలో గంజాయి మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం మెసేజ్ యూవర్ ఎస్పీ నెంబర్ 630-392-2572 కు లేదా డయల్100 కి సమాచారం అందించి, గంజాయి ,మత్తు పధార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యంమై గంజాయి రహిత జిల్లాగా మార్చాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.ఎస్పీ వెంట వేములవాడ ఇంచార్జ్ సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ అంజయ్య, సిబ్బంది ఉన్నారు.

## అబద్దాల బీజేపీ..

పథకాలు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు.ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహ అవసరాలకు 200 వరకు ఉచిత విద్యుత్, రు.500లకే గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల వైద్య సదుపాయం,ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన ప్రభుత్వం దేశం లో ఎక్కడా లేదన్నారు.రాబోయే ఖరీఫ్ లో ఏటా ఎకరానికి 15000 రైతు భరోసా అందిస్తామన్నారు.ఇంద్రమ్మ రాజ్యం రావాలంటే అందరికీ సుపరిపాలన కావాలంటే కాంగ్రెస్‌ని గెలిపించండి చేతి గుర్తుకు ఓటేయండి అని పిలు పునిచ్చారు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతకు కావాల్సింది చదువు అనే ఆయుధం

## చదువుతోనే యువతకు మార్గదర్శకం

## పౌర పటన మందిరాన్ని సందర్శించిన దాసరి ఉష



**సుల్తానాబాద్,ఏప్రిల్ 21(జనం సాక్షి) :** చదువు అనే ఆయుధంతో యువత ముందుకు వెళ్లాలని చదువుతోనే యువత తమ లక్ష్యాలను సాధిస్తారని బి ఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష అన్నారు. ఆదివారం మండలంలోని కదంబపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ కోడం అజయ్ ఏర్పాటుచేసిన పౌర పఠనం మందిరాన్ని సందర్శించారు ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ పౌర పటన మందిరాలను విద్యార్థులు యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వహీద్ తదితరులు పాల్గొన్నారు.

# పూసాలలో ముగిసిన బొడ్రాయి వేడుకలు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 21(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పూసాలలో నాలుగు రోజులుగా జరిగిన భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి,పోచమ్మ తల్లి వేడుకలు ఆదివారం బైండ్ల వారు బొడ్రాయి ముందు పెద్దపట్నం వేసి గొర్రె పొట్టేలు గావు పట్టి అందరి సమక్షంలో వేడుకలు ముగించడం జరిగింది, అనంతరం పలువురు మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాల క్రితం చేసిన గ్రామ దేవత బొడ్రాయి ఇప్పుడు చేసుకోవడం చాలా సంతోషకరమని అన్నారు,గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు,ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి గుర్రాల మల్లేశం,కోట రంగారెడ్డి పురం ప్రేమ్చందర్రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, వలస నీలయ్య, పధ్నాలుగవ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, చిలుక సతీష్ ,పురం రమణ, అలుగువెల్లి తిరుపతిరెడ్డి, కొయ్యడ రమేష్, చొప్పరి సుమన్, వేగోళం శంకర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు సిద్ధ తిరుపతి, కంకణాల ఆశాలు, ఆగండ్ల శంకర్,మత్స్య పారిశ్రామిక శాఖ సంఘం మాజీ చైర్మన్ ఉస్తం రవి కంకణాల తిరుపతి, మత్స్యశాఖ సంఘం డైరెక్టర్ కంకణాల సతీష్, పురం హరికిషన్, మత్స్యశాఖ సంఘం డైరెక్టర్ ఉస్తెం లక్ష్మీనారాయణ, బుర్ర సురేష్గుర్రాల కిరణ్, మాజీ సర్పంచ్ లంక శంకర్ కలువల శ్రీను, తమ్మన వేణి సతీష్, మల్లారెడ్డి, గడ్డం అంజి బుర్ర సునీల్, వడాల శేఖర్, పూసాల సాంబమూర్తి, మహిళలు గ్రామస్తులు పెద్ద ప్రజా ప్రతినిధులు యువతీ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న దీక్షలు

## ఇసుక క్వారీ రద్దు చేసేంతవరకు ఆందోళన



**సుల్తానాబాద్,ఏప్రిల్ 21(జనంసాక్షి) :** గత ప్రభుత్వం ఇచ్చిన ఇసుక క్వారీల అనుమతులను రద్దు చేసే అంతవరకు తమ ఆందోళన కొనసాగుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్ రావు హెచ్చరించారు. ఆదివారం ఇసుక క్వారీ రద్దు చేయాలని అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు ఎండను సైతం లెక్కచేయకుండా గ్రామస్తులు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ నాయకులు దన్నాయాక్ దామోదర్ రావు ఎంపీటీసీ సభ్యులు శీలం శంకర్ మాజీ సర్పంచులు కోడి కనకయ్య నల్లవెల్లి రాజమౌళి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తో పాటు పలువురు మాట్లాడుతూ తాగునీరు సాగునీటితో తాండవం చేస్తున్న ఇసుక క్వారీ అనుమతులపై ప్రభుత్వం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు పునరాలోచన చేయాలని కోరారు. అక్రమ ఇసుక రవాణా తో భూగర్భ జలాలు అడుగంటిపోయి సాగునీటితో పాటు తాగునీటికే ప్రమాదం ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామ ప్రజల డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఇచ్చిన ఇసుక క్వారీల అనుమతులను పూర్తిస్థాయిలో రద్దు పరచాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఇంకా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు.

## అదనపు కలెక్టర్ ఆదేశాలు బేకదర్

**ముస్తాబాద్ ఏప్రిల్ 21 ( జనం సాక్షి)** జైన మత ప్రచారకుడు మహావీర్ జయంతి సందర్భంగా ఆదివారం చికెన్, మటన్ విక్రయాలు, గ్రామ పంచాయతీ పరిధిలలో నిలిపి వేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఒక ప్రకటనలో ఆదేశించారు. పట్టణాలు, గ్రామ పంచాయతీల పరిధిలో జంతు వదశాలలు తెరువకుండా చూడాలని సూచించారు. మండల స్థాయి ప్రభుత్వ అధికారులకు. వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు. మటన్ చికెన్ నిర్వాహకులను వివరణ కోరగా. మాకు ఏ ప్రభుత్వ అధికారి గాని పంచాయతీ కార్యదర్శి గాని మాకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదు అసలు మాకు సమాధానం చెప్పారు



# ఫుడ్ పాయిజన్ పై చర్యలు ఏవి?

## ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్

### విద్యార్థులను పట్టించుకోని వైనం

### జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్



**సుల్తానాబాద్,ఏప్రిల్ 21(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంతో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కావడానికి కారణమైన సంబంధిత ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిబంధనలు ఉన్న తూతూ మంత్రంగా పర్యవేక్షణ లేకపోవడంతోనే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారన్న విమర్శలున్నాయి. ఏబీవీపీ నాయకులు కారణమైన సంబంధిత అధికారిని తక్షణమే ఉద్యోగం నుండి తొలగించాలన్న డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడిన ఇంతేనా అన్న పరిస్థితులు దాపురిస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారులు ప్రిన్సిపాల్ ను వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని పలువురు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు కోరుతున్నారు.

# పొలంలో దర్శనమిచ్చిన కొండచిలువ

## భయాందోళనకు గురైన రైతులు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 21(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండల కేంద్రం గట్టేపల్లి రోడ్డులో గల దేశెట్టి సత్యనారాయణ పొలంలో ఒకేసారి కొండచిలువ దర్శనం ఇవ్వడంతో రైతులు భయాందోళనకు గురయ్యారు. కొండచిలువను పట్టుకొని చంపివేయడంతో రైతులందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన అంతటి దంపతులు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 21(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ ఉమ్మడి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ పుష్పలత దంపతులు ఆదివారం పెద్దపల్లి నియోజకవర్గం లోని పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టణానికి చెందిన గరిగే శ్రీనివాస్, రౌతు నాగరాజు కుటుంబాలలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.

# ప్రమాద వశాత్తు బావిలో పడి వృద్ధుడు మృతి



**వీణవంక ఏప్రిల్ 21(జనం సాక్షి)**వీణవంక మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన బొంగోని పోశయ్య గౌడ్ శనివారం రాత్రి10 గంటల సమయంలో ఇంటి నుండి బహిరభూమికి వెళ్లి చాలాసేపటి వరకు తిరిగి ఇంటికి రాక పోయేసరికి కుటుంబ సభ్యులు అనుమానంతో బొంగోని పోషయ్య కు పరిసర ప్రాంతాలలో వెతికగా ఇంటికి దగ్గరలో గల వ్యవసాయ పొలం గట్టు పైన చెప్పులు చేతి కర్ర కనబడగా కుటుంబ సభ్యులు అనుమానము తో పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో పాతాళ గరిగేతో వెతకగా అదే రాత్రి వ్యవసాయ బావిలో నుండి బొంగోని పోశయ్య శవంను బయటకు తీసినామని వారన్నారు.మా తాత పోశయ్య మతిస్థిమితం సరిగా లేక బహిర్భూమికి వెళ్ళగా ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడని తెలిపారు మృతుని మనవడు బొంగోని శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తోట తిరుపతి తెలిపారు

# దేవునితో సంబంధం కలిగి ఉండాలి

## డాక్టర్ జాన్ పాల్



మంథని, (జనంసాక్షి) :క్రైస్తవులు బైబిల్ చదువు తూ ప్రార్థనలు చేస్తూ దేవునితో దగ్గరి సంబంధం కలిగి ఉండాలని విశాఖపట్నం నుండి వచ్చిన దైవజనులు డాక్టర్ జాన్ పాల్ అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో జరిగిన మూడు రోజుల వార్షిక సభల్లో పాల్గొని వాక్యోపదేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతి కోసం ఎల్లప్పుడూ ప్రార్థనలు చేస్తూ ఉండాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ వల్లూరి ప్రభాకర్, మహేష్, అజ్మీర దయ రాజు, మంథని మార్కు, కలువల సామెల్, గద్దల రాజేష్, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎంకే జోసెఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, దాసరి సదానందం, రామగిరి కుమార్, ఈర్ల సదానందం తో పాటు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ రేణుకా ఎల్లమ్మతల్లి కళ్యాణ మహెూత్సవంను విజయవంతం చేయండి

## ఎడపల్లి గ్రామ గౌడ సంఘం ప్రతినిధులు



**ఎడపల్లి, ఏప్రిల్ 21 ( జనంసాక్షి ) :** శ్రీ రేణుకా ఎల్లమ్మతల్లి కళ్యాణ మహెూత్సవంను విజయవంతం చేయాలని ఎడపల్లి మండల గౌడ సంఘం ప్రతినిధులు కోరారు. ఆదివారం ఎడపల్లిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈ నెల 26వ తేదిన శు క్రవారము ఉ? 6-00 గం?లకు ఎల్లమ్మగుడి దగ్గర పందిరి మరియు పుట్ట ఎల్లమ్మ వద్ద పందిరి గదపావన ఇంటి వారి వద్ద పందిరి మరియు ఆ? 8-00 గం?లకు మంగళహారతులు తీసుకొని గదపా వన ఇంటి దగ్గరికి రావాలన్నారు. గదపావన పూజ తర్వాత గటం పూజ తర్వాత లంద దగ్గరికి పోవాలి, తరువాత మాదిగ వారి దగ్గరికి జోగు ఎత్తుటకు వెళ్ళాలి. గడపావనం ఇంటి దగ్గర భోజనాలు చేసిన తరువాత మన గౌడ్ల ఇంటి వద్ద జోగు ఎత్తుటకు వెళ్ళాలి. 26వ తేదీన శుక్రవారము మొత్తం ఎడపల్లి గౌడ్స్ ఇంటి వద్ద జోగు ఎత్తుట, 27వ తేదీన శనివారము ఏడు ఊర్ల వద్ద జోగు ఎత్తుట, 28వ ఆదివారము ? 6-00 గం?లకు గౌడ కుటుంబ సభ్యులు అందరూ. ఇంటి ముందర పందిరి వేసుకోవాలి 8-00 గం?లకు వేయి కండ్ల బోసం ఎత్తుట తరువాత గూండ్లవారి వల ఎత్తుల గ్రామ దేవతలకు కొబ్బరికాయలు కొట్టవలెను ప్రొద్దున ఉ? 9-00 గం?లకు పోచమ్మ బోనాలు మరియు పూజ తరువాత మేకలు కోసు కోవడం, 29వ తేదీన సోమవారము ? 6-00 గం?లకు గౌడ్స్ అందరూ ఇంటి ఇంటికి మంగళహారతులు, పాలు, పెరుగు, నీళ్ళ బిందె, కొబ్బరికాయ తీసుకొని గడపావనం ఇంటి వారి వద్దకు రావాలి. అక్కడి నుండి కాటమయ్య బోనం ఎదుర్కొని తరువాత గంగా బోనం ఎత్తుకొని పుట్ట బంగారాం గంప తీసుకొని ఎల్లమ్మ గుడి దగ్గరకు వచ్చి కాటమయ్య బోనం అర్పించి గంగబోనం చెరువులో తెప్ప తీసి పుట్టకు దీని పోసి మైలపోలు తీసి సులకుదంచడం అమ్మవారికి చిత్రకన్ను దిష్టి కుంబం తీసి కూరండ్లు పట్టి సా? 4-00 గం?లకు ఎడంత్రాల కోసం ఎరుకుల బుట్టి ఎదుర్కోవాలి. సా? 6-00 గం?లకు ఎల్లమ్మ వేషాధారణలో లంద వద్దకు వెళ్ళి లందలో నుండి ఎల్లమ్మను ఎదుర్కోవాలి రాత్రి 8-00 గం?లకు ఎల్లమ్మ బోనాల, 30వ తేదీన మంగళవారము ఉ? 6-00గం?లకు ఐరండ్లు, మంగళసూత్రం, మట్టెలు, ఎదుర్కోవాలి. తల్వాల బియ్యం, ఉ? 8-00 గం?లకు అమ్మవారి కళ్యాణం. ఉ?? 9-00 గం?లకు నాగవెళ్ళి, ఉ? 10-00 గం?లకు సత్యన బోనం ఎదుర్కొవడం. ఉ? 11-00 గం?లకు మేకపిల్లను మత్త గొల్పుట గావు పట్టడం. ఎల్లమ్మ తల్లికి ఒడుబియ్యం పోయడం, తరువాత గౌడ సభ్యులకు బియ్యం పోసుకోవడం, ఆడ బిడ్డలకు కేవలం బట్టలు పెట్టుకోవాలి ఒడుబియ్యం పోయరాదు. కావున గౌడ సోదరులు మరియు భక్తులు ఖచ్చితంగా ఇట్టి కార్యక్రమములో పాల్గొని విజయవంతం చేసి అందరూ అమ్మవారి గృసకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో నటరాజ్ గౌడ్, రవి గౌడ్, అశోక్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, ఎల్లాగౌడ్, నర్సాగౌడ్. కె. నాగ గౌడ్. ఆర్. స్వామి గౌడ్. ఎస్. సతీష్ గౌడ్. డి. భూమా గౌడ్, శేఖర్ గౌడ్, కె. మల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాటమీద నిలకడ లేని కాంగ్రెస్

## బిఆరు గ్యారంటీలను అమలు చేయని వాళ్లు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారు



**శంకరపట్నం, ఏప్రిల్ 21(జనం సాక్షి):**మాటమీద నిలకడ లేని కాంగ్రెస్ పార్టీ, టికెట్టు వస్తేనే ప్రజలు గుర్తుకు వస్తారు ఆ నాయకులకు అని, ప్రజలను ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని, కాంగ్రెస్ నాయకులను బిజెపి పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి ఎద్దేవా చేశారు.ఆదివారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలోబిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ అధ్యక్షతన పాత్రికేయ సమావేశంలో నిర్వహించారు ఈ మీడియా సమావేశానికి హాజరైన వెంకట్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల గుండెల్లో , మనసులో బిజెపి మోదీ, ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ మాత్రమే ఉన్నారని , మాటమీద నిలకడలేని , 6 గ్యారంటీలతో ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని జనం విశ్వసించే పరిస్థితి లేదని , కరీంనగర్ ఎంపీ టికెట్ వస్తేనే ప్రజలకు ముఖం చూపెడతామని , లేకపోతే జనం మధ్యలోకి రానోళ్లకు ఓట్లు వేసే పరిస్థితి లేదని , కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, ముఖ్యంగా శంకరపట్నం మండలం కాంగ్రెస్ నాయకులు రాజకీయ అవగాహన లేకుండ మాట్లాడుతున్నారని విమర్శించారు. దేశంలో ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్, ఫిర్ ఏక్ బార్ కరీంనగర్ ఎంపీ బండి సంజయే ఉండాలనే కృత నిశ్చయంతో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ప్రజలు ఉన్నారని తెలిపారు. బిజెపి మోదీ ప్రభుత్వం పనితీరుపై ప్రజానీకం విశ్వాసం, నమ్మకంతో ఉన్నారని, అందుకే వరుసగా మూడోసారి కూడా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని, జోస్యం చెప్పారు. దేశ భవిష్యత్తు , అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం బిజెపి ఆలోచన చేస్తుందని, ఆ దిశగానే బిజెపి పార్టీ మ్యానిఫెస్టో ను ప్రకటించిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇచ్చిందని, 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రగల్బాలు పలికి నేడు చేతులెత్తేసిందన్నారు . మహిళలకు ప్రతినెల 2500, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, 15000 రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు 12000, వృద్ధులు ,వితంతువులు, బీడీ కార్మికులకు రూపాయలు 4 వేలు, ఇల్లు లేని పేదలందరికీ 5 లక్షల ఆర్థిక సాయం లాంటివి , గ్యారంటీ హామీల్లో భాగంగా ఉన్నాయని , వీటన్నింటినీ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంద న్నారు. 6గ్యారెంటీ ల పేరుతో కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయకుండా అక్కడి ప్రజలను మోసం చేసిందని, అదే 6గ్యారెంటీ హామీల పేరుతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇక్కడి ప్రజలను కూడా మోసం చేసిందన్నారు. తెలంగాణ ,ఎన్నికల్లో ఓటేస్తే దండగ అనే భావన ప్రజల్లో ఉందన్నారు.అభివృద్ధి విషయానికి వస్తే కరీంనగర్ఎంపీగా బండి సంజయ్ చేసిన కేశవపట్నం నుండి చల్లూర్ వరకు రోడ్డు నిర్మాణమునకు 25 కోట్లు, తాడికల్ నుండి గంగిపల్లి వరకు రోడ్డు నిర్మాణమునకు 13.5 కోట్లు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సుమారు 10 కోట్లు, ఎంపీ లార్డ్స్ ద్వారా కేశవపట్నం గ్రామానికి 25 లక్షలు, లింగాపూర్ గ్రామానికి 30 లక్షలు, కొత్తగట్టు గ్రామానికి 10 లక్షలు, కలువల ప్రాజెక్టు మరమ్మత్తులకు 10 లక్షలు, ముత్తారం అంబేద్కర్ భవన నిర్మాణాలకు 3 లక్షలు మంజూరి చేయగా ఇవి కాకుండ కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా మండలంలో రైతు వేదికలు, డపింగ్ యార్డులు, నర్సరీల నిర్మాణం, స్మశాన వాటికలు వంటి పనులు చేపట్టడమే కాకుండా బండి సంజయ్ గారు తన సొంత నిధుల నుండి నియోజకవర్గానికి ఒక అంబులెన్స్ కొనుగోలు చేసి ఉచితంగా ప్రజలకు సేవ చేస్తున్నారు. అలాగే కరోనా సమయంలో ఉచిత ఆక్సిజన్ కిట్లను వందల సంఖ్యలో నిరుపేదల కొరకు పంపిణీ చేశారు. అలాగే ముఖ్యంగా జగిత్యాల నుండి వరంగల్ వరకు రోడ్డు నాలుగు వరుసల దారి నిర్మాణం నిమిత్తం బండి సంజయ్ కుమార్ చొరవతో 2160 కోట్ల రూపాయలు నిధులు మంజూరవ్వగా త్వరితగతిన పనులు కొనసాగడం జరుగుతుంది. బిజెపి పార్టీ రాముని పెరు చెప్పి ఓట్లు అడుగుతం మీరు బాబార్ పెరు చెప్పి ఓట్లు అడగండి అని కాంగ్రెస్ నాయకులడగాలన్నారు.బిజిలి సారయ్య, శివారెడ్డి, బొజ్జ సాయి కుమార్, వి.రాజేందర్, గొల్లిపెల్లి శ్రీనివాస్ గోపి కుమారస్వామి, చెరుకు శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడే కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది



**ముస్తాబాద్ ఏప్రిల్ 21 (జనం సాక్షి)**కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా రానున్న ఎన్నిక ల్లో వినోద్ కుమార్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఎంపీపీ జనగామ శరత్ రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఆ యన స్వగృహంలో ఆదివారము విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత పది ఏళ్ల కాలంలో పేదల సంక్షేమాని కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు గడపగడపకు వివరించి ఓట్లను అభ్యర్థించాలని కార్యకర్తలకు సూచించారు.మిట్ట ప్రాంతమైన ముస్తాబాద్ మండలంలోని మోనికుంట మద్దికుంట చీకోడు చిప్పలపల్లి ముస్తాబాద్ వెంకట్రావు పల్లి బంధనకల్ గ్రామాలు వర్షాధారత పంటలపైనే ఆధారపడే ఉండేవని గత కెసిఆర్ పాలనలో మండుటెండల్లో కాలేశ్వరం జాలాలతో చెరువు కుంటలను నింపి రెండు పంటలు పండించిన పరిస్థితులను రైతులు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బొంపల్లి సురేందర్రావు బిఆర్ఎస్ నాయకులు సర్వర్ పాషా .బత్తుల అంజయ్య పట్టణ శాఖ అధ్యక్షులు ఎద్దండినరసింహారెడ్డి .చీటీ వెంకట నరసింహారావు. శీలం స్వామి .యాది మల్లేష్ యాదవ్. విశ్వనాథం. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# డాక్టర్ కృష్ణమూర్తి కుటుంబంలో విషాదం

## అమెరికా రోడ్డు ప్రమాదంలో హుజూరాబాద్ విద్యార్థి మృతి



**హుజూరాబాద్, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :**హుజూరాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కృష్ణమూర్తి కుటుంబంలో విషాదం నెలకొంది. అమెరికాలో అరి జోనా రాష్ట్రంలో చదువుతున్న తన మనువడు ముక్క నివేష్ (20) ఆదివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషాద సంఘటన జరగడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. వివరాలిలా ఉన్నాయి...డాక్టర్ ముక్క కృష్ణమూర్తి మనువడు, డాక్టర్ నవీణ్ స్వాతి దంపతుల రెండోవ కుమారుడు నివేష్ గత సంవత్సరం జనవరిలో ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ విద్య కోసం అరిజోనా రాష్ట్రంలోని అరిజోనా స్టేట్ యూనిర్సిటీలో చేరాడు. ప్రస్తుతం నివేష్ రెండోవ సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం కళాశాలకు వెళ్ళి తిరిగి కారులో వెళ్తుండగా వెనుక నుంచి మరో కారు బలంగా ఢీ కొన్న ప్రమాదంలో నివేష్తో పాటు స్నేహితుడు గౌతమ్ మృతి చెందినట్లు, ఈ ఘటన సమాచారాన్ని అక్కడి పోలీసులు అందించినట్లు తెలిపారు. చెట్టంత కుమారుడి మరణ వార్త తెలుసుకున్న తల్లిదండ్రులు. కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. కాగా అమెరికాలోని అరిజోనా రాష్ట్రం నుంచి నివేష్ మృతదేహం హుజూరాబాద్కు చేరుకునేందుకు మూడు రోజులు పట్టనున్నట్లు బంధువులు తెలిపారు. విషయంతెలుసుకున్న పలువురు ప్రముఖులు, వైద్యులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు డాక్టర్ కృష్ణమూర్తి ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నారు. ఆదివారం సాయంత్రం హుజూరాబాద్ నియోకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ డాక్టర్ కృష్ణమూర్తి ఇంటికి వెళ్ళి విషయం తెలుసుకొని పరామర్శించారు. నివేష్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# నిరుపేద పెళ్లికూతురుకు పుస్తె మట్టెలు అందించిన ఎంపీపీ



**ముస్తాబాద్ ఏప్రిల్ 21 ( జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామంలో పోతిరెడ్డి నారాయణ బాలలక్ష్మి దంపతుల ప్రథమ పుత్రిక నీరజ వివాహం ఉన్నందున వారి ఇంటికి వెళ్లి పుస్తె మట్టెలు వితరణ చేసిన . ఎంపీపీ జనగామ శరత్ రావ,ఈ పుస్తె మట్టెలను వధువు తల్లిదండ్రులకు అందించిన స్థానిక ఎంపీటీసీ పడిగే సవిత ఆంజనేయులు మాజీ ఎంపిటిసి కొప్పు లక్ష్మణ్ యువజన నాయకులు పడిగే లక్ష్మీనరసింహ మరియు పోతిరెడ్డి సాయిలు గురుగుల మల్లేష్ ఇవ్వడం జరిగింది .ఎంపీపీ జనగామ శరత్ రావు గారి మంచి మనసుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.బడుగు బలహీన వర్గాల వారికి బిఆర్ఎస్ కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని ఎంపీపీ జనగామ శరత్ రావుగారు తెలిపారు